
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 21 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణకు కేంద్రం ప్రోత్సాహకం అందించాలి

- రెండో యూనిట్ విస్తరణకు పాత థర్మల్ స్టేషన్లకు ఆర్థిక సహకారమివ్వాలి
- లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కేటీపీఎస్ ఆధునికీకరణ, పాత ప్లాంట్ల పునరుద్ధరణకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చొరవ చూపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం 377 నిబంధన కింద

మిగతా 2 లో...



## ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో
# నిబంధనలు తప్పకుండా పాటించాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- హెచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

మిగతా 2 లో...





## రైళ్ళను పునరుద్ధరించాలి.
### ఎంపీ రఘురాంరెడ్డి.

**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి రైల్వే జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డు నుండి డోర్నకల్ జంక్షన్ మధ్యలో నడిచే రైళ్ళను పునరుద్ధరించాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎం కు లేఖ రాశారు. కారేపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి వచ్చిన ఎంపీ రఘురాంరెడ్డి దృష్టికి రైల్వే సమస్యలను తీసుకొచ్చారు. కరోనా సమయంలో డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను రైల్వే శాఖ రద్దు చేయగా కరోనా తర్వాత కాజీపేట మణుగూరు, డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను ఐదు సంవత్సరాలు పూర్తయినా నేటికి పునరుద్ధరించలేదని

మిగతా 2 లో...

## వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పర్యాటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు
- మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి
- వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన



క్షేత్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2 లో...

## బతుకమ్మ ఘాట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి.




**సత్తుపల్లి, ఆగస్టు20 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గల పెద్దచెరువును ఇటీవల బతుకమ్మ ఘాట్ కొరకు నూతన నిర్మాణం చేపట్టగా, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే బతుకమ్మ పండుగకు ఏర్పాట్లను ముమ్మరంగా చేయాలని, ఎటువంటి ట్రాఫిక్,నష్టం జరగకుండా బతుకమ్మ నిమజ్జనం కు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం చెరువును పరిశీలించి, చెరువు నిండుగా నీటితో నిండటంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంటకు సరిపోయే నీరు ఉందని, చెరువులో చేపల పెంపకం బావుందని, దీని ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి ఏర్పడుతుందని అన్నారు. ఇంకా బతుకమ్మ ఘాటుకు ఏమైనా

మిగతా 2 లో...

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణకు కేంద్రం ప్రోత్సాహకం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఈ అంశాన్ని ప్రస్తావించారు.దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైంది.తెలంగాణ రాష్ట్రంలో 820 మెగావాట్ల విద్యుత్తును అందిస్తున్నఈ కేటీపీఎస్ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా రెండు 800 మెగావాట్ల యూనిట్లుగా ఆధునికీకరణ చేపట్టాలని అన్నారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కేటీపీఎస్ కు పుష్కలమైన బొగ్గు నిల్వలు, నీటి సరఫరాకు కిన్నెరసాని రిజర్వాయర్, రైల్వే లైన్ల అనుసంధానం, సబ్ స్టేషన్లు మరియు విద్యుత్ సరఫరా లైన్లు ఉన్నట్లు వివరించారు.పాత థర్మల్ స్టేషన్లకు ఆర్అండ్ఎం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో సాంకేతిక సహకారం, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు.

## బతుకమ్మ ఘాట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి.



(మొదటి పేజీ తరువాయి...)

అవసరాలు ఉన్నాయా అని రేజర్ల రైతులతో మాట్లాడినారు. పండించే పంటలకు నీరు సక్రమంగా అందుతుందా,ఏమి కావాలన్నా ధైర్యంగా మీ నాయకులకు లేదా నాకైనా తెలియజేయవచ్చు అని తెలిపారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,దొడ్డ శ్రీనివాసరావు,దేశిరెడ్డి నాగిరెడ్డి,కనుమత రెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఇండ్ల శ్రీను, తడికమల్ల అంజయ్య, గండ్ర శ్రీనివాస్ రెడ్డి దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైళ్ళను పునరుద్ధరించాలి.

(మొదటి పేజీ తరువాయి...)

ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న మిగతా రైళ్లకు కూడా రైల్వే శాఖ పోచారం, గాంధీపురం, చీమలపాడు, తడికలపూడి, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ తీసివేసిందని ఆ స్టేషన్లలో రైళ్ల హాల్టింగ్ ఇవ్వాలని సురేందర్ రెడ్డి ఎంపీకి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు డోర్నకల్ జంక్షన్ మధ్యలో ఉన్న అన్ని స్టేషన్లలో అన్నిరైళ్లకు హాల్టింగ్ కల్పించాలని రైల్వే జిఎంకు లేఖ రాశారు. మాదారం రోడ్డులో కారేపల్లి నుండి ఇల్లందు, గాంధీపురం వద్దగల గేట్ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, భద్రాచలం రోడ్డు నుండి తిరుపతి కి ప్రతిరోజు ఎక్స్ ప్రెస్ రైలు నడపాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలుస్తానని ఎంపీ తెలిపారని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి తెలిపారు. రైల్వే సమస్యలపై స్పందించిన ఎంపీ కి సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి, మండల ప్రజలు కృతజ్ఞులు తెలిపారు.

## ఏల్లుట్ల మధుసూదన్ కు నివాళులర్పించిన మన ప్రజావాణి స్టేట్ బ్యూరో వీరభద్రం



**ప్రజా జ్యోతి నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏలుట్ల సైదులు సోదరుడు మధుసూన్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు దశదినకర్మ కార్యక్రమం సూర్యాపేట జిల్లా ఎస్ ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు ఎస్ మండల పరిధిలోని ఏ పూరు లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రజావాణి తెలుగు దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రతినిధి.తూటిపల్లి వీరభద్రం ఎన్9 న్యూస్ తెలంగాణ ఆంధ్ర కోఆర్డినేటర్ శివాజీ. నమస్తే తెలుగు దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో పంబ రవి తదితరులు సూర్యాపేట జిల్లా ఎస్ ఆత్మకూరు మండలంలోని ఏపూరు లోని మధుసూదన్ గృహానికి చేరుకొని చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యంకల్పించారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు.మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు.ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు.నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్,ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు.హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందు కు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్,ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్,డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్నిప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు.హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు,టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు.ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్. డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి.కళావతి బాయి,డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా.వెంకట రమణ,డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా.మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి,ప్రభుత్వ,ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు,డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్,డిపిఎం.దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్,డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను,బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 20, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండల కేంద్రంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి అందజేశారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాత్రి వేళలో వీధిలైట్లు వెలగకు ఇబ్బంది పడుతున్నారని, మురుగు కాలువలు తీయాలని, వర్షం వస్తే నీళ్లు ఆగి గుంటలో నిలిచిపోతున్నాయని ఆర్ అండ్ బి రోడ్ నుంచి సబ్ స్టేషన్ లోకి వెళ్లే దారి, పక్కన దారిలో రోడ్డు గుంటల బడి బురద మయంగా మారిందని అటువైపు నడిచే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణ గురవుతున్న భూములను కాపాడాలని, బ్లీచింగ్ చల్లి దోమల మందు కొట్టి దోమలను నివారించాలని, వ్యాధుల నుండి ప్రజలను రక్షించాలని మండల కేంద్రం సెంటర్లో హై ఫోకస్ లైట్ ఏర్పాటు చేయాలని వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో రోడ్లమీద యాక్సిడెంట్లు జరుగుతున్నాయని గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు ఒక కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండల కేంద్రంలో రాత్రి వేళల్లో పెద్ద లైట్లు హైమాస్ లైట్ లేవపోవడం వల్ల చీకటిగా ఉంటూ డ్యూటీలకు వచ్చేటువంటి హాస్పిటల్స్ సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెంటర్లో పెద్దలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సెంట్రల్ లైటింగ్ కోసం అనేకసార్లు డిమాండ్ చేస్తున్న పరిష్కారం కావటం లేదని పబ్లిక్ టాయిలెట్ మంజూరైనప్పటికీ వాటిని నిర్మించకపోవడం అన్యాయమని సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్, మద్దినేని శ్రీనివాస్, విప్పల నవీన్, కొమ్ము నాగేశ్వరరావు, బొజ్జ ముత్తయ్య, నేలమడుగు పుల్లయ్య, పోలేబోయిన ముత్తయ్య, స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు హాజరైన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి):** భారతదేశ మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పట్టణంలో శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించినారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అదేవిధంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలాభిషేకం చేసి,ఘన నివాళి కాంగ్రెస్ నాయకుల సమక్షంలో అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశాన్ని సాంకేతిక విజ్ఞానంలో,ముందుకు నడిపించారని, నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారని, రాజీవ్ గాంధీ గ్రామీణ,గృహ నిర్మాణ యోజన,జాతీయ విద్యా మిషన్,స్వయం ఉపాధి పథకం,సామాజిక న్యాయపద కిసాన్,న్యాయ యోజన,వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి భారతదేశానికి దృఢవిశ్వాసాన్ని నింపిన మహనీయుడని తెలియజేశారు. ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిత్యం ప్రజలతోనే తిరుగుతూ నిరుపేదల అభివృద్ధికి ఏ సంక్షేమ పథకాలు బాగుంటాయో అని ఆలోచన తోటి భారతదేశాన్ని ముందుకు నడిపించిన ఉన్నత వ్యక్తి అన్నారు. మానవ బాంబుతో అతన్ని తుది ముట్టించారని తెలియజేశారు. ఇలాంటి వ్యక్తి భారతదేశానికి ప్రధాన మంత్రిగా రావడం దేశ ప్రజలు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల,పట్టణ అధ్యక్షులు శివవేణు, గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, యూనిస్, వినుకొండ కృష్ణ, టోపీ శ్రీను, తోట సుజలరాణి, డి ఎన్ చారి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, విరివాడ నాగభూషణం, ఎన్.ఎస్.యు.ఐ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ని ఘనంగా సన్మానించిన మీ సేవా నిర్వాహకులు



**బోనకల్,ఆగస్టు 20,(ప్రజాజ్యోతి):** మండల ప్రజలకు ఉత్తమ తహసీల్దార్ గా సేవలు అందించి ఆగస్టు పదిహేనోవ తేదీన జిల్లా కలెక్టరు అనుదీప్ దురిసెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దారు మద్దెల రమాదేవిని మండల మీసేవా నిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు,ఉత్తమ తహసిల్దార్ ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మీసేవ మండల అధ్యక్షులు యంగల రవికుమార్,పాసంగులపాటి కోటేశ్వరరావు అనిల్ , ఆఫీజ్,రంగా,వణిజా,ఫినిజిన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై మహాధర్నా

- **యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ**



**బోనకల్,ఆగస్టు20,(ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ తెలియజేశారు.మండల కేంద్రంలో బుధవారం నాడు జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు.మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్నప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10లను రద్దు చేసి జిఒ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్స్ స్కేలు ఇవ్వాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలని 010 హెడ్ ద్వారా జీతభత్యాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు,పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుయస్‌పిసి నిర్ణయించిందన్నారు.జులై 23, 24, 25 తేదీలలో మండల తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి మెమోరాండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. అనివార్యంగా ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటి యఫ్ బోనకల్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు,మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు, మండల కార్యదర్శి పి.నరసింహారావు,సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ,మండేపూడి నరేష్,టి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- **ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంజనీరింగ్ యాజమాన్యాలు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలో ఈ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 12 ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, మధర్ థెరిస్సా కళాశాల చైర్మన్ చలసాని సాంబశింరావు, శ్రీచైతన్య కళాశాల చైర్మన్ శ్రీదర్, ప్రియదర్శిని కళాశాల నవీన్, నేషనల్ డిగ్రీ కళాశాల భరత్, ధరిపల్లి కళాశాల కిరణ్, బొమ్మా కళాశాల రాజేశ్వరరావు, కె. ఎల్. ఆర్. కు చెందిన మణి, సాయిస్ఫూర్తి నుండి దాసరి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ ఖలామ్ నుండి చావా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల ఫీ రీయింబర్స్మెంట్ టోకెన్ అమౌంట్ సుమారు 24 కోట్ల రూపాయలను వెంటనే ఇప్పించాలని వామపక్ష పార్టీల సెక్రటరీలను మరియు ఖమ్మం జిల్లాకు చెందిన 3 మంత్రులను కలవాలని నిర్ణయించారు.ఫీ రీయింబర్స్మెంట్ అనేది కళాశాలలకు సంబందించినది కాదని, ఇది కేవలం విద్యార్థులకు సంబందించిన అంశమని, రీయింబర్స్మెంట్ రావటం జాప్యం జరగటం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి లోనవుతున్నారని, దానిని ప్రభుత్వం గ్రహించాలని కోరారు.ఫ్రీ రీయింబర్స్మెంట్ వలన పేద, గ్రామీణ ప్రాంతాలను చెందిన విద్యార్థులు ఈ రోజు సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి, కుటుంబాలు ఉన్నత స్థితికి చేరాయని అని తెలిపారు.ఫీ రీయింబర్స్మెంట్ లో అత్యధిక భాగం హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలలవే కావున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను మినహాయించి మిగిలిన 8 జిల్లాలను రూరల్ జిల్లాలుగా భావించి కళాశాలల యాజమాన్యంతో కలిసి ప్రభుత్వంపై వత్తిడి తేవాలని నిర్ణయించారు.

# సీజనల్ వ్యాధులు దోమల నివారణకు చర్యలు చేపట్టండి

- **పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు**





**బోనకల్,ఆగస్టు 20,ప్రజాజ్యోతి:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని పలు చోట్ల నీరు నిల్వ ఉండడంతో దోమలు బెడద ఎక్కువగా ఉందనీ తద్వారా దోమల ద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా,చికెన్ గున్యా లాంటి వ్యాధుల భారీన పడుతున్నారని,దోమల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం బోనకల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వర్ కి బాధితులతో కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు,శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు కలుషితమవుతున్నాయని,దోమలు విపరీతంగా పెరుగుట వలన ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ కార్యదర్శిని కోరారు. స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి గ్రామంలోని చెరువు బజారులో జ్వర పీడత ప్రజల కుటుంబాలను సందర్శించి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలన్నారు,ఈ వర్షాకాలంలో వేడి చేసిన నీటిని త్రాగాన్నారు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని బాధితులకు సూచించారు,వినతి పత్రం అందజేసిన వారిలో గద్దె రామారావు,నర్సింశెట్టి భవాని,కంఠసాని భవాని,కోలా రాము,కంఠసాని నాగరాజు,కంఠసాని నాగమణి,మేడ కనకయ్య తదితరులు ఉన్నారు.

# కారేపల్లి లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** మాజీ భారత ప్రధాని క్రీస్తు శేషులు రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు బుధవారం సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో భారత దేశ ప్రధాని అయినాడు, యువకుడిగా భారత దేశంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారు. ఆయన సమయంలోనే భారతదేశం సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెంది ప్రపంచం చూపు భారతదేశం వైపు మల్లించిన మహానేత రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పెన్నిధిగా పేరుంది నాడు. అన్ని రంగాలలో దేశాన్ని ముందడుగులో ఉంచినటువంటి మహానుభావుడు ఆయనని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, సింగరేణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్, మేదరి టోని, అడప పుల్లారావు, డేగల ఉపేందర్, హనీప్, పోల గాని శ్రీనివాసరావు, గుగులోతు భీముడు, శంషుద్దీన్, ఎస్ కే పాషా, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో పేదల ఇళ్ల స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్





**తల్లాడ, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో పేదల ఇళ్ల స్థలాలను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు తో కలిసి పరిశీలించారు. దీంతో ఎమ్మెల్యే రాగమయితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఆ స్థలాన్ని పరిశీలించారు. ఆ భూమి ఎంతవరకు ఉందనే విషయాన్ని ఆ గ్రామానికి చెందిన కర్ణం గాంధీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ భూమిని పేదలకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సర్వే చేసి పేదలకు ఇవ్వాలని ఆదేశించారు. ఆ స్థలంలో క్యాన్సర్ కు కారకమయ్యే కోనాకార్పస్ మొక్కలు ఉండటంతో వాటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రధాన అనుచరుడు గుర్రం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా సుధాకర్, రాయల రాము, జక్కంపూడి కిషోర్, గుర్రం నాగేశ్వరరావు, ఏరువా గోపాలరావు, మాజీ ఎంపీటీసీ మాధవి, మాజీ సర్పంచ్ స్వరాజ్యం, రామారావు, సీతారాములు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

- అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టరీత్యా చర్యలు
- మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను సందర్శించిన
- సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



**బోనకల్,ఆగస్టు 20,(ప్రజాజ్యోతి ):** ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని,అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర తెలిపారు.మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన సందర్శించారు,ఎరువుల దుకాణాలలో,ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, సేల్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, పాస్ మిషన్ పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు.రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని,ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.రైతులు యూరియాను అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని,అలాగే యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ,ఎరువుల షాప్ యజమానీ చెన్నా సుధీర్ ఉన్నారు.

## తోపుడు బండి ఆధ్వర్యంలో పిల్లలకు నోట్స్ పంపిణీ



**కల్లూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** మర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల యందు తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు సుమారు పదివేల రూపాయలు విలువచేసే బుక్స్,నోట్ బుక్స్, స్లేట్స్ ఎరేజర్స్, ఎస్సే రైటింగ్ కాపీస్ బుక్ మెటీరియల్స్ డైరీస్ పాఠశాల పిల్లలకి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం నాయక్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు వీరబాబు, సురేష్, మరియు తోపుడు బండి ఫౌండేషన్ నిర్వాహకులు దయాల కిషోర్ దత్ మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, మచ్చ శ్రీనివాసరావు, హరిమిరెడ్డి రాజబోయిన శ్రీనివాస్, మౌర్య చంద్ర, బైర్ల కాంతారావు, ఉబ్బన బాబురావు, తోట సుబ్బారావు, పాల్గొనడం జరిగింది.

## కళాశాల విద్యార్థులకు మెటీరియల్స్ వితరణ చేసిన లెక్చరర్



**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ పి. సుధారాణి కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే తెలుగు మెటీరియల్స్ 6000 రూపాయల విలువైన వాటిని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయకుమారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్స్ ను వినియోగించుకొని కష్టపడి చదివి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**కల్లూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** కల్లూరు మెయిన్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు వ్యవసాయం మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల నడుమ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ఆళ్లకుంట నరసింహారావు,ఉస్మాన్, భూక్య శివ నాయక్, నోటి కృష్ణారెడ్డి మట్టా. రామకృష్ణ, ధారారంగా,తురాబ్ అలీ, యనమల రాము, పొన్నూరు వెంకటేశ్వరరావు, దామాల సురేష్, బాజీ,మురళి నాయుడు, ఉబ్బన రాంబాబు, బొల్లం ఉపేందర్, పసుపులేటి శ్రీనివాసరావు, టి పుల్లాచారి, బుర్రి వీరయ్య, బానోతులాల్ సింగ్, అప్పిరెడ్డి, భూక్య కృష్ణ, నాగిరెడ్డి, ఎస్ డి బాజీ కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి

- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి హరిత.




**కల్లూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి హరిత కల్లూరు మండల ప్రజలకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసుకునే వినాయకుని మండపాల కమిటీ సభ్యులకు ఎస్సై. డి హరిత ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. వినాయక చవితి సందర్భంగా కల్లూరు మండల గ్రామాలలో నిర్వహించే వినాయకుడి ఉత్సవాల కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి అన్నారు. మరియు వినాయకుడి విగ్రహం ప్రతిష్టించే స్థల యజమాని అంగీకార పత్రం, విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు పోలీసు శాఖకు అందించాలని సూచించారు, డీజే సౌండ్ అనుమతులు లేవని తెలిపారు. భక్తులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామాల ప్రజలందరూ గమనించి పైన తెలిపిన విధంగా పోలీసు శాఖ ను సంప్రదించ వలసిందిగా తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే జైలు శిక్ష అర్హులు అవుతారని హెచ్చరించారు. ఎదురయ్యే అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు ఉత్సవ కమిటీ సభ్యులే తీసుకోవాలని కోరారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గమనించి ముందస్తుగా తగిన ధ్రువీకరణ పత్రాలతో పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని, గణేష్‌నవరాత్రి ఉత్సవాలను కల్లూరు మండలం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై డి హరిత కోరారు.

## యూరియా కోసం రైతులకు షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకాణాలపై కేసులు

- ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక యూరియా అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది ఎరువుల దుకాణదారులు యూరియా కావాలంటే ఇతర ఎరువులు,పురుగుల మందు డబ్బాలు కొనుగోలు చేయాలని రైతులకు షరతులు పెడుతున్నారని, ఆలా షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి కేసులు నమోదు చేశారాని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నేలకొండపల్లి,చింతకాని,రఘునాథపాలెం, సత్తుపల్లి మండలలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు.రైతులకు యూరియాతో పాటు ఇతర బయోస్టిమ్యులెంట్ ట్యాగ్ చేసి యూరియాను విక్రయిస్తున్నట్లు గుర్తించారని తెలిపారు. వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు చేసినట్లు తెలిపారు.రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని అవసరం లేకున్నా యూరియా తో పాటు ఇతర ఎరువులు, పురుగు మందు డబ్బాలు బలవంతంగా అంటగట్టి, వ్యాపార లాభాల కోసం రైతులకు ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు.రైతులు సైతం యూరియా కొనుగోలు సమయంలో దుకాణదారులు ఏమైనా షరతులు పెడితే స్థానిక పోలీసులకు,వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## సమస్యలు లేని సత్తుపల్లి కోసమే మార్నింగ్ వాక్ ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి):** సమస్యలు లేని సత్తుపల్లి కోసమే ప్రజల వద్దకు వెళ్లి పూర్తిగా తెలుసుకొని,వారికి అండగా ఉండేందుకు మార్నింగ్ వాక్ గురువారం ఉదయం 06;30 నిమిషాలకు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ 8,9 వార్డులలో మార్నింగ్ వాక్ ప్రారంభిస్తానని సత్తుపల్లి శాసన సభ్యురాలు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ సమస్యలు ఇంకేమైనా ఉంటే మీ ఇంటి దగ్గరికి వస్తున్నాను,సమస్యలేని సత్తుపల్లి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియజేశారు.

# తూత నాగమణి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

- కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ
- 5లక్షల రూపాయల చెక్కును కుటుంబానికి అందజేసిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు,ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు సూదన్, మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వర రావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ ఉద్యమ కారిణి తూత నాగమణి దశదిన కర్మలో ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతా రావు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, దిండిగల రాజేందర్, తదితర నేతలతో కలిసి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబానికి అందజేయమని పంపిన 5లక్షల. రూపాయల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు.ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరువలేనిదనీ,అక్కచెల్లెమ్మలందరికీ ఆమె ఆదర్శమని,తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని,చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.ఆశయమనేదు గొప్పదని ఆ ఆశయం కోసం కోట్లాడినవారు గొప్పవాళ్ళని ఆ గొప్పవాళ్ళల్లో మన నాగమణి అక్క ఉన్నారనీ చరిత్రలో నిలిచిపోతారనీ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు మాట్లాడుతూ నాగమణి ప్రతి ఉద్యమంలో ముందుండేవారనీ,పోరాటాలే తెలంగాణను తెచ్చాయని. ఇలాంటి ఉద్యమ నాయకురాల వల మన కల నెరవేరిందనీ అన్నారు.మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగమణి గారు లేకపోవడం పార్టీకి చాలా పెద్ద లోటు, కానీ ఆమె చేసిన సేవలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయనీ. బిఆర్ఎస్ పార్టీ తరపున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, రావు జోగేశ్వర రావు, దొడ్డ రమేష్, కాపు సీతాలక్ష్మి, సింధు, రాజు గౌడ్,సున్నం నాగమణి,దారా యుగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, డా భూక్యా ప్రసాద్, మోహన్ రెడ్డి, రావుల శ్రీను,జలగం వాసు,గాజుబోయిన ఏసుబాబు, బుడే, పాకనాటి శ్రీను,నారం శేఖర్, మండవ సత్య, గుమ్మడపు విష్ణు, వల్లేపు నాగేశ్వర రావు,కుకలకుంట కిషోర్,భారత రాంబాబు,అనుదీప్,వేంపాటి భారత్, అబ్దుల్ జిన్నా, కునుసోతు చిట్టిబాబు, యాట్ల వెంకమ్మ, నల్లపు నాగేంద్ర రావు, శ్రీను, రాజు, తదితరులు ఉన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి,శ్రేణులతో కలిసి భారతరత్న, భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దార్శనికనేత రాజీవ్ గాంధీ ఆయన దేశ భవిష్యత్తు పై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపే ఎన్నో విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఐటి కమ్యూనికేషన్స్ పరిశోధన ఆర్థిక విద్య పంచాయతీరాజ్ పరిపాలన ఎన్నికల ఇతర అన్ని రంగాల్లోనూ రీజనల్ నేతగా పలు సంస్కరణలు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారు.ఆయన వేసిన బీజాలు మహా వృక్షాలుగా మారే ఆ ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. పిన్న వయస్సు లో 40కే దేశంలో అత్యున్నతమైన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన రాజీవ్ గాంధీ ఐదేళ్ల పాలనలో దేశ అభివృద్ధికి పునాదులు వేశారు.మూస పద్ధతుల్లో కాకుండా ఆధునికమైన దృక్పథంతో నిర్ణయాలు తీసుకున్న ఆయన ఆలోచనలు నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తాయి ఆధునిక యుగంలో ప్రపంచంలో పోటీపడేలా 21వ శతాబ్దంలో దేశాన్ని నూతన పదంలో నడిపించేలా రాజీవ్ గాంధీ ముందు చూపుతోనే నేడు మనం అగ్రదేశాల వరుసన నిలబడ్డాం రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ 1984 లోక్ సభ ఎన్నికల్లో సాధించిన 414 స్థానాలు రికార్డు ఇప్పటికీ చిరస్థాయిగానే నిలిచిపోయాయి.దేశ ప్రజలు ఎంతో నమ్మకంతో అందించిన భారీ విజయాన్ని ఆయన ప్రజల ఆశయాల కోసమే అంకితం చేశారు.దేశం ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దూసుకుపోతుందంటే దానికి కారణం నాడు రాజీవ్ గాంధీ సాంకేతిక రంగానికి పెద్దపేట వేయడమే ఆయన ఐటి టెలికాం రంగంలో విప్లమాత్మక నిర్ణయాలు తీసుకుంటూ కంప్యూటర్ల వ్యవస్థకు నాంది పలికారు.నాడు సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రాజీవ్ గాంధీ 1984లో సెంటర్ ఫర్ డెవలప్మెంట్తో టెలిఫోన్ రంగంలో ఊహించని మార్పులు వచ్చి ఎస్.టి.డి, పిసిఓ,వ్యవస్థలు దేశాల్లోనే సామాన్య ప్రజలకు అందుబాటులకు వచ్చాయి.ఐటీ విద్యారంగంలో సంస్కరణలు యువత ప్రయోజనాలకే లక్ష్యంగా అయితే విద్య రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయల్లో కూడా భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయస్సు 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు 1991 వ పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటకారి కాదని చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించారు.యువత విషయంలోనే కాకుండా ఎన్నికల వ్యవస్థలో పలు సంస్కారాలు చేపట్టారు 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్టీ ఫిరాయింపులు నిరోధక చట్టాన్ని బలోపేతం చేశారు.పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి జాతిపిత మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కలను సహకారం చేసి రాజీవ్ గాంధీ దేశంలోనే పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేశారు గ్రామస్థాయి నుంచి అధికారిక వికేంద్రీకరణ జరగాలని సంకల్పంతో 1989లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం దేశంలోనే పంచాయతీలకు ఆర్థిక స్వావలంబన చేకూరుస్తూ మూడంచల వ్యవస్థతో విశేష అధికారాలను కట్టబెట్టెందుకు 64వ రాజ్యాంగ సవరణ చేశారు.దీనికి అనుగుణంగానే పీవీ నరసింహారావు నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 93లో 73వ రాజ్యాంగ సవరణలో పంచాయతీరాజ్కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించింది.ఆర్థిక సంస్కరణలు ప్రభుత్వ పాలన ప్రజలకు పారదర్శకంగా అందుబాటులో ఉండాలని రాజీవ్గాంధీ కాంక్షించారు విదేశీ పెట్టుబడులు పరిశ్రమలు దేశానికి తరలివచ్చేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టారు దేశంలో మానవ వనరులు అభివృద్ధి కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండాలనే తలంపుతో రాజీవ్ గాంధీ 1985లో మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ఆ బాధ్యతను పీవీ నరసింహారావుకి అప్పగించారు.అమెరికా సోవియట్ దేశాలతో సత్సంబంధాలు కొనసాగించడమే కాకుండా 1985లో సార్క్ స్థాపనతో కీలక పాత్ర పోషించారు. కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్న తనకు వైద్యం కోసం రాజకీయాలకు అతీతంగా రాజీవ్ గాంధీ ఆర్థిక సాయం చేశారని బిజెపి సీనియర్ నేత మాజీ ప్రధాని వాజ్పేయి స్వయంగా ప్రకటించారు.1985 ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ద్వారా కాకుండా శాంతి స్వేచ్ఛ సమానత్వం తో మానవాభివృద్ధి సాధించవచ్చని రాజీవ్ గాంధీ చెప్పిన ప్రసంగానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి ఇంత మహోన్నత నాయకుడే జయంతి ని నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుపుకోని,స్మరించుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.అనంతరం మయూరి సెంటర్, కాలువ ఒడ్డు లోగల రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,బొడ్డు బొందయ్య సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,షేక్ అబ్బాస్ భేగ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, గజ్జి సూర్యనారాయణ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కామా అశోక్,గడ్డం వెంకటయ్య,నూకారపు వేంకటేశ్వరరావు,జెర్రిపోతుల అంజనీ కుమార్, బెజ్జం గంగాధర్,బచ్చలికూర నాగరాజు,లింగాల రవి కుమార్,వెంకట్రావు,పర్వత శ్రీనివాస్, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,యాసబోయిన శ్రీశైలం, షేక్ జాని పాషా, రజ్జీ భాయ్,వాసిం,నారాయణ,గడ్డికొప్పుల ఆనందరావు, ప్రసాద్,బండి నాగేశ్వరరావు, జాని,రమణ, ఫరీద్ ఖాద్రి,భూక్యా సురేష్ నాయక్, అల్లే సాయికిరణ్, కోలికపొంగు రమేష్,వీరేష్, జాని,యశ్వంత్,చల్లా ప్రతిభారెడ్డి,ఊరుకొండ చంద్రిక,నీలవేణి,అన్నపూర్ణ,సుగుణ,బలుసు లక్ష్మీ, ఉమాదేవి, బాలిని శ్రీనివాస్, చట్టు మంగ,పత్తికొండ శ్రీనివాస్, కలిమెల శ్రీను, గుడవర్తి సురేష్ షేక్ యూసఫ్, బత్తుల గీత,దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పార్లమెంట్ లో ఘన నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పుర స్కరించుకుని బుధవారం పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్ లో రాజీవ్ చిత్రపటం వద్ద ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. తెలంగాణకు చెందిన కాంగ్రె స్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,కడియం కావ్య తదితరులతో కలిసి ప్రసంగించారు. భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ఆగస్టు 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానం ఆగస్టు 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ, 5వ,8వ తరగతులలో మిగిలిపోయిన సీట్లలో ప్రవేశం కొరకు కోయ,గోండు,నాయకపోడు,తదితర గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో మిగిలిన సీట్లలో ఖమ్మం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రవేశం అందిస్తున్నామని, 3వ తరగతిలో మిగిలిన నాలుగు సీట్లు, 5వ తరగతిలో రెండు సీట్లు, 8వ తరగతిలో మిగిలిన రెండు సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 30న ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను తరగతి వారీగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని,ఆసక్తి గలవారు ఆగస్టు 28 న సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ – 30 సమీకృత జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిద్ధాంత నిబద్ధకు కట్టుబడిన కార్యకర్త పుల్లయ్య



**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి :** సిద్ధాంత నిబద్ధకు కటుబడిన కార్యకర్త పోతురాజు పుల్లయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ లు అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. పోతురాజు పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి నేతలు మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, భూస్వామ్యుల వ్యతిరేక పోరాటాలకు ఉద్యమగడ్డగా ఉందన్నారు. ఉసిరికాయలపల్లి ప్రాంతంలో భూస్వాములను నెదిరించిన పోరాడిన వారిలో పోతురాజు కుటుంబం ముందుందన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు ఈ ప్రాంత కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం పార్టీ పెరుగుదలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, ఎల్లావుల రాములు, పచ్చిపాల రమేష్, నరసయ్య, వెంకన్న, శ్రీను, తిరపయ్య, వీరు, కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు టిఆర్ ఎస్ నాయకులు జాల సాంబ పాల్గొన్నారు.

## నిరుపేదల ఇండ్ల స్థలాల కోరిక నెరవేర్చుతాను ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి):**ఎన్నో సంవత్సరాల నుండి నిరుపేదలు ఇంటి స్థలాలు లేక,అద్దె ఇంటిలో నివసిస్తున్నారని, అలాంటి వారికి ఇండ్ల స్థలాలు కచ్చితంగా ఏర్పాటు చేస్తానని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి రేజర్ల ఎన్టీఆర్ కాలవను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దెలు చెల్లించుకొని స్థితిలో జీవనాన్ని గడుపుతున్నారని, వారికి కచ్చితంగా ఇంటి స్థలం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పని ఎట్లా ఉంటుందో నిరూపిస్తానని అన్నారు. ప్రతి నిరుపేద కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి చెందాలని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నడిచే విధంగా ఉన్నాయని తెలియజేశారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ హయాంలోనే చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జక్కుల ప్రభాకర్ కమల్ భాష చల్లగుండ్ల నరసింహారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సింగరేణి ఎంపీడీవో గా పి శ్రీనివాసరావు





**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల అభివృద్ధి అధికారిగా పి. శ్రీనివాసరావు బుధవారం జాయిన్ అయినారు. గతంలో పది మండలాలు ఎంపీడీవో గా పనిచేసి కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ లో పని చేస్తూ బదిలీపై సింగరేణి ఎంపీడీవో గా ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిగా నా ఉద్యోగం సింగరేణి మండలం ఈఓఆర్డిగా జాయిన్ అయినాను. ఆ సమయంలోనే మండల ప్రజల తో నాకు చాలా దగ్గర సంబంధం ఉన్నది. మండలం అంతా సుపరిచితమే మండల అభివృద్ధికి నా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, నాతోటి ఉద్యోగస్తులు అందరి సహాయ సహకారాలు తీసుకొని మండలాన్ని అభివృద్ధిలో ముందంచలో ఉంచుతానని పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోని ఎంపీ ఓ ఎం. రవీంద్రప్రసాద్, సూపర్డెంట్ రమేష్ బాబు, ఏపీవోబి. కోటేశ్వరరావు, ఆఫీస్ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు గుగులోతు భీముడు, ధారావత్ వినోద్ నాయక్ లు శాలువా కప్పి అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు.

## జడల వెంకటేశ్వర్ల మృతి బాధాకరం.

- సిపిఎం నాయకులు.



**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లికి చెందినజడల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మరణించినాడు. బుధవారం సిపిఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారు మాట్లాడుతూ మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, టిఆర్ఎస్ నాయకులు అమరజీవి జడల వెంకటేశ్వర్లు, ఆయన తెలంగాణ కోసం చేసిన పోరాటం మండల ప్రజలు ఏనాటికి మరిచిపోరని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయి నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా నాయకులు మెరుగు రమణ, కొండబోయిన ఉమావతి, బి ఆర్ ఎస్ నాయకులు సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 20 మండలాల్లోని 571 గ్రామాలలో ఒకే రోజు పనుల జాతర నిర్వహణ
- పనుల జాతర - 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక ఆగస్టు 22న పనుల జాతర– 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ,తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను పనుల జాతర –2025" ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 571 గ్రామాలలో ఆగస్టు 22న పనుల జాతర–2025 నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్,పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన,చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు,భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు.పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు,స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్,ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం,కోళ్ళ, గొర్రెల షెడ్, పండ్ల తోటలు,వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, జలనిధి క్రింద వాన నీటి సంరక్షణ–భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను,దివ్యాంగులను, పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకు లను ఈ సందర్భంగా సన్మానిస్తామని,పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్–ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముత్యం సారు సాహిత్య కృషి మరువలేనిది

- రేపాకుల శివలింగం.




**తిరుమలాయపాలెం, ఆగస్టు 20, ప్రజా జ్యోతి :**తెలుగు సాహిత్యంలో ఉద్యమ సాహిత్యానికి ప్రత్యేక స్థానం కల్పించిన ప్రముఖ పరిశోధకుడు, రచయిత డాక్టర్ ముత్యం సారు మన మధ్య నుంచి భౌతికంగా దూరమై నేటికి సంవత్సరకాలం అవుతున్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు రేపాకుల శివలింగం అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామంలో ముత్యం సారు ప్రథమ వర్ధంతి సభ లో పాల్గొని శివలింగం మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్సి అభ్యర్థిగా 1981 నుండి 82 లో ప్రతిష్టాత్మకమైన ఆర్ట్ కళాశాల ప్రెసిడెంట్ గా గెల్పొంది అప్పట్లో హార్ట్ కళాశాల ప్రెసిడెంట్ అంటే ఒక ఎమ్మెల్యే తో సమానం గుర్తింపు ఉండేదని. ముత్యం సారు విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యే నాటికి బీసీ. ఈ బీసీ ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇచ్చేది కాదని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి ఉద్యమాన్ని లేవదీసి ప్రభుత్వం దిగివచ్చేలా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మొట్ట మొదటి సారిగా కృషిచేసిన వ్యక్తిగా ముత్యం సార్ ఉన్నారని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ తెలుగు విభాగంలో నుంచి తొమ్మిది వేల కాలంలో నాలుగు జాతీయ సెమినార్ నిర్వహించి తెలంగాణ భాషను చరిత్రను సంస్కృతిని శాసనాలను గ్రంథస్తం చేశారని ఎన్నో పుస్తకాలను రచనలు శివలింగం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. మండల నాయకులు సుంచు వెంకన్న. సుంచు బిక్షం. మసూద. భద్రయ్య. బిక్షం. రామచంద్రు. తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- పోలీస్ స్టేషన్ ఆరుబయట పురుగుల మందు సేవించిన వ్యక్తిపై కేసు నమోదు.
- కారేపల్లి ఎస్ఐ బైరు గోపి.




**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:**ఎవరైనా మద్యం సేవించి పోలీస్ స్టేషన్కు వస్తే కఠిన చర్యలు తప్పవని కారేపల్లి ఎస్సై బి.గోపి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన పాలెపు వీరభద్రం మంగళవారం మధ్యాహ్నం సమయంలో కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద మద్యం సేవించి పోలీస్ స్టేషన్ బయట పురుగుమందుల డబ్బా తీసుకొని తాగడానికి ప్రయత్నించారన్నారు.ఈ విషయమై పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సంఘటన పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో చట్టం ఉల్లంఘించి పరుగు మందు తాగడానికి ప్రయత్నించిన, మద్యం సేవించి వచ్చి విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు



**తల్లాడ, ఆగస్టు 20(ప్రజా జ్యోతి ):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23న హైదరాబాదులో తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూఎస్ పిసి భాగస్వామ్య సంఘమైన తెలంగాణ ప్రభుత్వం టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు కోరారు. టి పి టి ఎఫ్ మండల కమిటీ సభ్యులతో కలిసి మండలంలోని వివిధ పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ఎంతో కాలంగా ఆపరిష్కృతంగా ఉన్నాయని, ఐదు డిఏలు పిఆర్సి పెండింగ్ లో ఉన్నాయని, జిపిఎఫ్ లోన్ సొమ్ము ,టీఎస్జిఎల్ఐ పేమెంట్స్, మెడికల్ రియంబర్స్మెంట్ సొమ్ము గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ రూపొందించి బదిలీలు ప్రమోషన్లు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో మండల నాయకులు ఇమ్మానియాల్ రాజు, పుల్లయ్య, అనంతరాములు ,గోపాల్, ఉషారాణి, సౌభాగ్యం, రమాదేవి , శివ పాల్గొన్నారు.

## హోంగార్డు ఉపేందర్ చికిత్స కై లక్ష రూపాయలు అందజేసిన పోలీస్ స్టేషన్ సిబ్బంది



**తిరుమలాయపాలెం, ఆగస్టు 20, ప్రజా జ్యోతి :** ఇటీవల తిరుమలాయపాలెం హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతున్న గుగులోత్ ఉపేందర్ హోంగార్డు డ్రైవర్ కు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది వైద్య ఖర్చుల నిమిత్తం తిరుమలాయపాలెం ఎస్ ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ నరసింహారెడ్డి కానిస్టేబుల్ వీరస్వామి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్య చికిత్స కొరకు ఒక లక్ష రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ సతీమణి తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.